క్లుప్తంగా

ప్రమాణ స్వీకారం



వైస్ ఎంపీపీని అభినందిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

పూతలపట్టు: కొత్తగా ఎన్నికైన పూతలపట్టు వైస్ ఎంపీపీ1 ద్వారకనాథరెడ్డి శుక్రవారం స్థాని క మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అధ్యక్షతన ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ తన కిచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు. అలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే, మండల నాయ కులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అవినీతి రహితంగా పాలన సాగిస్తున్న సీఎం స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. కార్య క్రమంలో వైఎస్సార్ సీపీ పెనుగొండ పరిశీల కులు తలపులపల్లి బాబు రెడ్డి, నాయకులు రాజారత్నంరెడ్డి, జెడ్పీటీసీ దేవిక, వైస్ ఎం పీపీ2 మురళి, మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సచివాలయ క న్వీనర్ సుధాకర్ రెడ్డి, దొరస్వామిరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రవీణ్, రామ్‌తులసి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లేఔట్ పరిశీలన



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఐరాల: మండలంలోని నాగవాండ్లపల్లె జగ నన్న లేఔట్‌ను శుక్రవారం ఎంపీడీఓ నిర్మ లాదేవి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లా డారు. అనంతరం సచివాలయ సిబ్బందికి స మావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్లు, ఇతర మౌలిక సదుపా యాల పనులు వేగవంతం చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానం ఏర్పాటుకు స్థల పరిశీలన

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం గువ్వక ల్లులో శ్మశానం ఏర్పాటుకు శుక్రవారం తహసీ ల్దార్ పార్వతి భూ పరిశీలన చేశారు. స్థలాన్ని కొలిచి, రాళ్లు నాటించాలని వీఆర్వోలకు ఆదే శించారు. శ్మశాన స్థలానికి సంబంధించి ఉన్న తాధికారులకు నివేదిక ఇచ్చినట్లు ఆమె చెప్పారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ ప్రసాద్, సర్వేయర్ కుమార్ పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్‌అదాలత్

పుంగనూరు: పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహి స్తున్నట్లు సీనియర్ సివిల్‌జడ్జి వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో అన్ని రకాల కేసులను పరిష్కరిస్తామన్నారు. లోక్‌అదాలత్‌లో పరిష్కారమయ్యే కేసులకు అప్పీల్ ఉండదని తెలిపారు. సమయం, డబ్బు వృధా కాకుండా కక్షిదారులు రాజీ ద్వారా కేసు లు పరిష్కరించుకోవడం శ్రేయస్కరమని పేర్కొన్నారు. కేసులు అధిక సంఖ్యలో పరిష్కా రమైయ్యేందుకు న్యాయవాదులు, అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

కల్యాణమస్తుకు దరఖాస్తులు

శాంతిపురం: కల్యాణమస్తు, షాదీ తోఫా పథకా లకు అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చని వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం గ్రీటా శుక్రవారం తెలి పారు. తొలి విడతలో మండలం నుంచి దరఖాస్తు చేసుకున్న 8 జంటలకు కల్యాణమస్తు నగదు మంజూరైందని చెప్పారు. వివాహం చేసు కునే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు గ్రామ సచి వాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల వివాహాలకు రూ.లక్ష, ఎస్సీ, ఎస్టీల కులాంతర వివాహాలకు రూ 1.20 లక్షలు, బీసీలకు రూ. 50 వేలు, బీసీ కులాంతర వివాహానికి రూ.75 వేలను ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఇస్తుందని తెలిపారు.

27నుంచి అవులపల్లె బ్రహ్మోత్సవాలు

తిరుపతి అలిపిరి: సోమల మండలం ఆవులప ల్లెలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయ బ్రహ్మోత్స వాలు ఈ నెల 28 నుంచి మార్చి 9వ తేదీ వరకు జరుగుతాయని టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. ఈనెల 27న అంకురార్పణ నిర్వ హిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉద యం, రాత్రి పలు వాహనాలపై స్వామివారు విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

మారెమ్మ ఆలయంలో రాహుకాల పూజలు

పుంగనూరు: పట్టణంలోని బస్టాండు వద్ద వెలసి ఉన్న శ్రీవిరూపాక్షి మారెమ్మ ఆలయం లో శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహిం చారు. ఉదయం 10-30 నుంచి 12 గంటల వరకు అమ్మవారికి అభిషేక పూజలు, అలం కరణలు జరిగాయి. హోమ పూజలు నిర్వహిం చారు. మహిళలు చలిపిండి, చల్లముద్ద పెట్టి, నెయ్యిదీపాలు వెలిగించారు. భక్తులకు తీర్థప్ర సాదాలు అందజేశారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- లబ్ధిదారుల ఎంపికలో అధికారుల నిర్లక్ష్యం
- పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆగ్రహం



షికారీ కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి

యాదమరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. ఆయన శుక్రవారం మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హించారు. అందులో ప్రజలు తమ సమస్యలను ఏక రువు పెట్టడంతో వెంటనే అధికారులతో మాట్లాడా రు. రాష్ట్ర మంతా పథకాలు సక్రమంగా అందుతుం టే ఈ ఒక్క మండలంలోనే ఎందుకు సమస్య వచ్చిం దని ప్రశ్నించారు. అధికారుల తీరు మార్చుకోవా లని, అర్హులందరికీ పథకాలు అందజేయాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇల్లు, నీరు ఇచ్చారు

మండలంలోని కీనాటంపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాలలో ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి పథకాలపై ఆరా తీశారు. షికారీ కాలనీలో ప్రజలతో మమేకమ య్యారు. వారు మాట్లాడుతూ జగనన్న ముఖ్యమం త్రి అయిన తరువాత ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేశారని, బోరు, ట్యాంకు మంజూరు చేసి తాగు నీటిని అందించారని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసిన భూములకు పాస్ పుస్త కాలు ఉన్నా, ఆన్‌లైన్‌లో లేనందున రైతు భరోసా రావడం లేదని విన్నవించుకున్నారు. మరి కొందరికి అర్హులుగా ఉన్నప్పటికీ పింఛన్లు, ఆధార్ కార్డులూ లేవని వాపోయారు. దీనిపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడుతూ మండల పరిధిలో అధి కారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని పై ఇక ముందు సీరియస్‌గా తీసకుంటామని స్పష్టం చేవారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా గ్రామాలలో ఉన్న అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. అనం తరం గ్రామీణ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి కష్టాలు ఉన్నా నేరుగా తననను సంప్రదించ వచ్చని సూచించారు. అర్హులకు ప్రతి ప్రభుత్వ పథకం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, ఎంపీపీ సురేష్, తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీఓ శివరాజ్ తదితర శాఖల అధికారులు నాయకులు మనోహర్ రెడ్డి, మనోహరన్, డానివేలు, హరనా రాయణ రెడ్డి, రవీంద్రబాబు పాల్గొన్నారు.

కటాఫ్ మార్కులు తగ్గించాలని వినతి

చిత్తూరు కలెక్టరేట్: కానిస్టేబుల్ పరీక్షల్లో కటాఫ్ మార్కులను తగ్గించాలని పలువురు అభ్యర్థులు కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు కలెక్టరేట్‌లో జేసీ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ అభ్య ర్థులు హరిబాబు, మదన్, జగదీశ్ మాట్లాడుతూ నోటిఫికేషన్‌కు, పరీక్షకు తక్కువ రోజులు సమయం ఉండడంతో సరిగ్గా సన్నద్ధం కాలేకపోయామ న్నారు. పలు కారణాలతో తక్కువ మంది పరీక్షలకు అర్హులయ్యారని చెప్పారు. ప్రభుత్వం తమ సమ స్యను పరిశీలించి కటాఫ్ మార్కులు తగ్గించాలని వారు కోరారు. కటాఫ్ మార్కులు తగ్గిస్తే మరిం తకొంత మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుం దని తెలిపారు.

వడదెబ్బపై అవగాహన కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ప్రియాంక

పూతలపట్టు: రానున్న రోజుల్లో ఎండ తీవ్రత పెరిగే అవకాశం ఉందని, వడదెబ్బ జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో శుక్రవారం విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ అండ్ శానిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, మార్చి నుంచి ఎండల తీవ్రత పెరగనున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 వరకు కూలీ లు వ్యవసాయ పనులకు వెళ్లరాదన్నారు. ఆ స మయంలో పనులు చేస్తే వడదెబ్బకు గురవడానికి ఆస్కారం ఉందని హెచ్చరించారు. ప్రతి వీహెచ్‌ఎ న్‌సీ వారికి కేటాయించిన గ్రామాలకు వెళ్లి వడదె బ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. మెడికలాఫీసర్ ప్రవీణ, సర్పంచ్ మాసిలామణి, హెల్తాఫీసర్ శ్రీనివాసమూర్తి, వీహెచ్‌ఎన్‌ఎస్‌సీ సెక్ర టరీ విజయ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో యాచకుడు మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న అధికారులు, సర్పంచ్

యాదమరి: మండలంలోని ఓటివారిపల్లె పంచాయ తీలో అనారోగ్యంతో యాచకుడు మృతిచెందడంతో స్థానిక సర్పంచ్ దహనక్రియలు నిర్వహించారు. ఓటివారిపల్లె పంచాయతీలోని మంగళపల్లె సమీపం లో యాచకుడు నిత్యం గ్రామాల్లో తిరిగేవాడు. రెం డు రోజులుగా అనారోగ్యంగా ఉన్నాడని, శుక్రవా రం ఉదయం రహదారి పక్కన అనారోగ్యంతో మృ తిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ భగ వతి, పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చి వారితో కలిసి దహనక్రియలు నిర్వహించారు.

మండలంలో 10 మందికి 'కల్యాణమస్తు'

బంగారుపాళెం: వైఎస్సార్ కల్యాణమస్తు పథకానికి మండలంలో పదిమంది ఎంపికై నట్లు ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలిపారు. తిమ్మోజు పల్లె సచివాలయాల పరిధిలో ముగ్గురు, కాటప్పగా రిపల్లె, కొదలమడుగు, నలగాంపల్లె, తగ్గువారిపల్లె, వెలుతురుచేను, జిల్లేడుపల్లె, జంబువారిపల్లె సచివా లయాల పరిధిలో ఒక్కొక్కరు చొప్పున ఏడుగురు వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫాకు ఎంపిక య్యారని వివరించారు. వీరందరికీ బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వివాహాలకు రూ.లక్ష చొప్పున, అలాగే ఎస్సీ, ఎస్టీ లలో కులాంతర వివాహానికి రూ.1.20 లక్షలు, బీసీ వివాహానికి రూ. 50 వేలు, బీసీ కులాంతర వివాహా నికి రూ. 75 వేలు, మైనారిటీల వివాహానికి రూ లక్ష, దివ్యాంగుల వివాహానికి రూ 1.50 లక్షలు, భవన నిర్మాణ కార్మికుల వివాహానికి రూ.40 వేలు ప్రభుత్వం ప్రోత్సాహక నగదు ఇస్తున్నట్లు వివరిం చారు.

ఆర్బీకేల్లో ఎమ్మార్పీకే ఎరువులు



మాట్లాడుతున్న పలమనేరు ఏవో సంధ్య

పలమనేరు: రైతులు అవస రమైన ఎరువులను రైతు భరోసా కేంద్రాల్లో ఎమ్మా ర్పీ ధరలకే పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి సంధ్య సూచిం చారు. పట్టణంలోని ఏడీ కార్యాలయంలో మండల సలహా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసా యశాఖ ఏడీ అన్నపూర్ణదే వి, సలహా సంఘం చైర్మెన్ రంగనాథం, సర్పంచుల సంఘం మండల అధ్య క్షుడు విశ్వనాథరెడ్డి హాజరైయ్యారు. ఏవో సంధ్య మా ట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. రైతులు ఈ-క్రామ్ నమోదు చేసుకుని ప్రభుత్వ ప్రోత్సాహకాలను అందుకోవాలని సూచించారు. రైతులకు అవసర మైన వ్య వసాయ పరికరాలు ఆర్‌బీకేల్లో అందు బాటులో ఉన్నాయని, అవసరమైన రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ గజేంద్రన్, సలహా కమిటీ సభ్యులు మనోజ్, తిరుమలేష్, మునిరాజ్, నర సింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, సెరికల్చర్ ఏడీ రవి నాయక్, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్ రహిత సమాజం అందరి బాధ్యత



కల్లూరులో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ

పులిచెర్ల(కల్లూరు): మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను దూరం చేసి ప్రతి ఒక్కరూ డ్రగ్ రహిత సమాజం కోసం పాటుపడాలని లయన్స్ క్లబ్ క్రీడా విభాగం జిల్లా అధ్యక్షుడు మహమ్మ దాలీ తెలిపారు. శుక్రవారం కల్లూరులోని వీఆర్ ఆర్ కళాశాల జాతీయ సేవా విభాగం, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాల అన ర్థాలపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈసం దర్భంగా మహమ్మదాలీ మాట్లాడుతూ మారక ద్రవ్యాలు, మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. కరెస్పాండెంట్ సురే ష్ పాల్గొన్నారు.

వినాయకుని సేవలో ఆహార భద్రతా కమిషన్ చైర్మన్



విజయప్రతాప్‌రెడ్డికి స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ చైర్మన్

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినా యకస్వామిని ఆంధ్ర రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ విజయప్రతాప్ రెడ్డి దర్శించుకున్నారు. స్వా మివారి దర్శనార్థం శుక్రవారం విచ్చేయగా ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి స్వాగతం పలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఆశీర్వాద మండపం లో వేదపండితులచే ఆశీర్వచనం ఇప్పించి,స్వా మివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

అనధికార ఫ్లెక్సీల తొలగింపు

పూతలపట్టు: మండలంలో అనధికారంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని పూతలపట్టు ఎమ్మె ల్యే ఎంఎస్ బాబు ఆదేశించారు. శుక్రవారం మం డల పర్యటనకు వచ్చిన ఆయన అనధికార ఫ్లెక్సీలను గమనించి పైవిధంగా అధికారులను ఆదే శించారు. మళ్లీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వారిపై చర్య లు తీసుకోవాలన్నారు. ఆయన ఆదేశాలతో పం చాయతీ అధికారులు సిబ్బందితో ఫ్లెక్సీలు తొలగిం చారు.

పాఠశాలలకు ఆర్‌ఓ ప్లాంట్లు

- ఏపీసీ వెంకటరమణారెడ్డి



టేకుమంద హైస్కూల్‌లో ఆర్‌ఓ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఏపీసీ వెంకటరమణారెడ్డి

బంగారుపాళెం: నాడు-నేడులో ప్రతి పాఠశాలకు ఆర్‌ఓ ప్లాంట్ (శుద్ధమైన తాగునీరు)ఏర్పాటు చేయ నున్నట్లు సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మం డలంలోని టేకుమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. నాడు-నేడు పథకం కింద జరుగుతున్న అదనపు తరగతి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పనులు పూర్తి చేసేలా సంబంధిత అధి కారులు కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమం లో ఎంఈఓ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఓ ప్లాంట్స్ తనిఖీ బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్‌తో ప్రభుత్వ రాయితీలు



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా

ఐరాల: ఈ-క్రాప్ నమోదుతో రైతులకు ప్రభుత్వ రాయితీలు, పథకాలు వర్తిస్తాయని జిల్లా వ్యవసా యాధికారి హబీబ్‌బాషా తెలిపారు. శుక్రవారం మండలంలోని మొరంపల్లెలో ఈ-క్రాప్ నమోదు చేసుకున్న రైతుల పొలాలను, నిర్మాణంలో ఆర్ బీకే కేంద్రాలను పరిశీలించారు. అనంతరం వ్యవ సాయశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. సాగులో విన్నూత విధానాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. పీఎం కిసాన్ ఈకేవైసీ, ఎరువుల సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో ఏడీఏ మధుసూదన్‌రెడ్డి, ఏఓ వరలక్ష్మి, ఏఈఓ ద్రాక్షాయణి, ఆర్‌బీకే సిబ్బం ది పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రాఘవేం ద్రవర్మ తెలిపారు. ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని పేర్కొ న్నారు. అధికారులు సిబ్బంది విధిగా హాజరుకా వాలని తెలిపారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

చిత్తూరు అర్బన్: నగర, పురపాలక సంఘాల పరి ధిలో పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ నగర, పురపాలక కమిష నర్లు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజ యవాడ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నగరపాలక అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, నీటి, ఖాళీ స్థలాలు, ట్రేడ్ లైసెన్సులు, సైన్ బోర్డు పన్నుల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 'క్లాప్' కార్యక్రమం అమలులో భాగంగా యూజర్ చార్జీల వసూళ్ల శాతం పెంచాలని ఆదేశించారు. రీ సర్వే పక డ్బందీగా, పొరపాట్లకు తావులేకుండా చేయించాల న్నారు. 'జగనన్నకు చెబుదాం', రోడ్ల మరమ్మత్తులు అంశాలపై సమీక్షించారు.

పక్కాగా రీ సర్వే

కమిషనర్ జె.అరుణ మాట్లాడుతూ, రీ సర్వే కార్యక్ర మాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా చేయడానికి అవసర మైన చ ర్యలు తీసుకున్నామని, శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. పన్ను వసూళ్లకు సంబంధిం చి పురోగతిని వివరించారు. కాన్ఫరెన్స్‌లో ఎం హెచ్‌ఓ డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మి, ఏసీబీ రామ కృష్ణుడు, సీఎం గోపి, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పైమాఘంలో 'ఫ్యామిలీ డాక్టర్'



పైమాఘం అంగన్‌వాడీ కేంద్రంలో సూచనలిస్తున్న వైద్యాధికారి ప్రియాంక

తవణంపల్లె: అంగన్‌వాడీ పిల్లల ఆరోగ్యం విషయం లో జాగ్రత్తలు తీసుకోవాలని తవణంపల్లె వైద్యా ధికారి డాక్టర్ ప్రియాంక సూచించారు. శుక్రవారం మండలంలోని పైమాఘంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 శిబిరంలో 107 మందికి డాక్టర్ ప్రియాంక వైద్య పరీక్షలు నిర్వహిం చి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనం తరం పైమాఘం అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. తర్వాత బీపీ, మధుమేహం వ్యాధిగ్రస్తులకు, గర్భిణులు, చిన్న పిల్లలకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు సుబ్రమ ణ్యం రెడ్డి, శ్రీనివాసులు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఆలయ కుంభాభిషేకం




హోమ పూజలు, ప్రత్యేక అలంకరణలో స్వామి,అమ్మవార్లు

యాదమరి: మండలంలోని పెరుమాళ్లపల్లెలో దాతలు నిర్మించిన వీరబ్రహ్మంగారి ఆలయ కుంభా భిషేకాన్ని వేదపండితులు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెరుమాళ్లపల్లెకు చెం దిన లేట్ గోవిందరెడ్డి కుమారులు రాజారెడ్డి, మల్ రెడ్డి సొంత నిధులతో వీరబ్రహ్మంగారి ఆలయం నిర్మించారు. పనులు పూర్తి కావడంతో శుక్రవారం వేకువజామున హోమాలు, యజ్ఞాలు నిర్వహించి శాస్త్రోక్తంగా ఆలయ కుంభాభిషేకం నిర్వహించి కలశ స్థాపన చేశారు. అనంతరం మూలస్థానంలో ప్రతిష్ఠించిన విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించి పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కుంభాభిషేకం సందర్భంగా ఆలయంను సుగంధ పుష్పాలతో అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అరుణమ్మ



మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకుంటున్న అరుణమ్మ

సోమల: సోమల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అరుణ మ్మను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిం ది. శుక్రవారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి చేతుల మీదగా ఆమె నియామక పత్రాన్ని అం దుకున్నారు. రెండవసారి చైర్మన్‌గా అవకాశం కల్పించి నందుకు మంత్రి పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎం పీపీ ఈశ్వరయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్య క్షుడు గంగాధరం, వైస్ ఎంపీపీ ప్రభాకర, నేతలు మనోహర్, గురుప్రసాద్ పాల్గొన్నారు.

ఖాజీగా సైపుల్లా సిరాజ్



సైపుల్లా సిరాజ్‌కు నియామక పత్రం అందిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

సదుం: సదుం మండల ప్రభుత్వ ఖాజీగా సైపుల్లా సిరాజ్‌ను నియ మిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదగా నియామక పత్రం అందుకున్నారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి వన్నె తేస్తానని ఆయన తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి కుటుంబా నికి రుణపడి ఉంటానని తెలిపారు. మాజీ సర్పంచ్ సయ్యద్ బాషా, మైనారిటీ నేతలు కాలేషా, కము రుద్దీన్, ఖాజాపీర్,అంజాద్, చాంద్ బాషా, అన్సర్ బాషా, అబ్దుల్ రషీద్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి లక్ష్మీప్రసన్న

సోమల: మండలంలోని ఇరికిపెం ట రైతు భరోసా కేంద్రంలో మహిళా రైతులకు చిరుధాన్యాల సాగు,సేంద్రియ వ్యవసాయంపై జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి లక్ష్మీప్రసన్న శుక్రవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య రక్షణపై శ్రద్ధ పెరగడంతో చిరుధా న్యాలైన రాగులు, జొన్నలు, కొర్ర లదే భవిష్యత్ అన్నారు. ప్రతి రైతు ఈ పంటలను సాగు చేయాలని సూచించారు. చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. సేంద్రియ విధానంలో చిరుధాన్యాలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి పొందవచ్చునని పేర్కొన్నారు, ఏఓ సుధాకర్, వీపీఏ కిషోర్ తది తరులు పాల్గొన్నారు.